



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

బుధవారం 11 జూన్ 2025 పేజీలు 8


# కృష్ణాతరంగాలపై..

## ప్రపంచ రికార్డుకు సర్వం సిద్ధం



- 200 వాటర్ క్రాఫ్ట్స్‌పై వెయ్యిమందితో ఫ్లోటింగ్ యోగాకు ఏర్పాట్లు
- యోగాపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వినూత్న ప్రయత్నం
- ఎక్కడా ఇబ్బంది తలెత్తకుండా అన్ని జాగ్రత్తలూ తీసుకుంటున్నాం
- కనుల విందుగా జరిగే బృహత్తర కార్యక్రమానికి ప్రతిఒక్కరూ ఆహ్వానితులే
- ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- భారతీయ వారసత్వ సంపద ప్రతిఒక్కరికీ చేరువకావాలి
- మీడియా సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

వివరాలు 2లో



## నిరాటంకంగా యోగ ఆంధ్ర

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో గత మే నెల 21వ తేదీ నుండి మొదలైన యోగ ఆంధ్ర కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నేతృత్వంలో సంయుక్త కలెక్టర్ యోగాంధ్ర కార్యక్రమాల సంపూర్ణ పర్యవేక్షణ అధికారి గీతాంజలి శర్మ, సమన్వయ అధికారి విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు పర్యవేక్షణలో యోగాంధ్ర కార్యక్రమాలు సజావుగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా జిల్లాలో 7,19,464 2

## గుడివాడను ప్రగతి పథంలోకి తీసుకెళుతున్నాం...



కూటమి ఏడాది పాలనలో నందివాడ మండలంలో రూ.6.45కోట్ల అభివృద్ధి పనులు పూర్తి....

బూతులు తిట్టుకుంటే ప్రజలకు మంచి జరుగుతుందా?....

నందివాడ మండలంలో రూ.2.86 కోట్ల నిధులతో నిర్మాణం పూర్తి చేసుకున్న రహదారులను ప్రారంభించిన ఎమ్మెల్యే గ్రామ గ్రామాన ఎమ్మెల్యే రాముకు అపూర్వ స్వాగతం పలికిన ప్రజలు...

ప్రజలందరితో కలిసి సి. సి. రోడ్ల పండుగ నిర్వహించుకోవడం సంతోషంగా ఉంది

ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

వివరాలు 6లో...

సమన్వయంతో కార్యక్రమాన్ని...

## విజయవంతం చేద్దాం

ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జూన్ 10, మేజర్ న్యూస్ :** యోగా ఆన్ వాటర్ క్రాఫ్ట్ - ఫ్లోటింగ్ యోగా కార్యక్రమాన్ని సమష్టి కృషితో, సమన్వయంతో విజయవంతం చేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక యోగాంధ్ర-2025లో భాగంగా ఈ నెల 11వ తేదీన

మిగతా 2లో...



## నిత్య యోగాతో నవ జీవిత యోగం

8 లో



# నేడు పలు అభివృద్ధి పనులు ప్రారంభించనున్న ఎమ్మెల్యే



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో రూ.18 కోట్ల 69 లక్షల 70వేలతో చేసిన పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఈ నెల 11వ తేదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారని ఎమ్మెల్యే కార్యాలయం నుండి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఉదయం 9 గంటలకు అవనిగడ్డ మండలం పులిగడ్డలో జల వనరుల శాఖ ఆధ్వర్యంలో స్టేట్ డిజాస్టర్ మిటిగేషన్ ఫండ్స్, ఆపరేషన్ అండ్ మెయింటినెన్స్ ఫండ్స్ రూ.8.83 కోట్ల అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రారంభిస్తారు. ఈ నిధుల్లో రూ.5,63,26,000లతో అవనిగడ్డలో దివి సౌత్ ఛానల్ రక్షణ గోడ నిర్మించి, కాలువ గట్లు బలోపేతం చేశారు. పులిగడ్డ ఆక్విడెక్ట్ సమగ్ర అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. నియోజకవర్గంలోని సాగునీటి కాలువలకు 42 నూతన షట్టర్లు ఏర్పాటు చేశారు. గుండేరు మేజర్ డ్రైనేజీలో కిక్కిస, పూడిక తొలగింపు చేపట్టారు. లింగన్నకోడు మేజర్ డ్రైనేజీలో కిక్కిస తొలగింపు చేపట్టారు. రత్నకోడు మేజర్ డ్రైనేజీలో పూడిక తొలగింపు చేపట్టారు. రూ.మూడు కోట్ల ఇరవై లక్షలతో ఓ అండ్ ఎం కింద నియోజకవర్గంలో ఇరిగేషన్, డ్రైనేజీ శాఖల పరిధిలోని కేఈబీ కెనాల్ సహా, ప్రధాన, బ్రాంచ్ పంట కాలువలు, మేజర్, మీడియం, మైనర్ డ్రైనేజీల్లో తూటికాడ, గుర్రపుడెక్క తొలగింపు పనులు చేపట్టారు. ఉదయం 10 గంటలకు మోపిదేవి మండలం కే.కొత్తపాలెంలో పల్లె పండుగ కార్యక్రమం కింద ఉపాధి పథకం నిధులు రూ.కోటీ 24 లక్షల పది వేలతో గ్రామంలో నూరు శాతం సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయ్యేలా 1,768 మీటర్ల మేర నిర్మించిన పదిహేను సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభిస్తారు.

ఉదయం 11 గంటలకు ఘంటసాల మండలం ఘంటసాలపాలెంలో ఆర్.అండ్.బీ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ హెల్త్ మిషన్ 15వ ఆర్థిక సంఘం హెల్త్ గ్రాంట్ రూ.50 లక్షలతో నూతనంగా నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభిస్తారు. మధ్యాహ్నం మూడు గంటలకు అవనిగడ్డ మండలం దక్షిణ చిరువోలు లంకలో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా ఉపాధి పథకం నిధులు రూ.64 లక్షలతో 1,070 మీటర్ల మేర నూరు శాతం సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయ్యేలా నూతనంగా నిర్మించిన పదిహేను సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభిస్తారు. సాయంత్రం 4 గంటలకు కోడూరు మండలం ఉల్లిపాలెంలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో లింగన్నకోడు మేజర్ డ్రైనేజీ పై పీ.ఎం.జీ.ఎస్.వై నిధులు రూ.రెండు కోట్ల 80 లక్షలతో నూతన వంతెన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేస్తారు. అనంతరం ఉల్లిపాలెం–సాలెంపాలెం మధ్య పీ.ఎం.జీ.ఎస్.వై–3 నిధులు రూ.మూడు కోట్ల 70 లక్షలతో నూతనంగా నిర్మించిన 4.1 కిలోమీటర్ల ప్రధాన రహదారి ని ఎమ్మెల్యే ప్రారంభిస్తారు. సాయంత్రం 5 గంటలకు కోడూరు గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా ఉపాధి హామీ పథకం నిధులు రూ.98 లక్షల 70 వేలతో 1,563 మీటర్ల మేర నూతనంగా నిర్మించిన పది సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభిస్తారు.

# గుడ్లవల్లేరులో ఘనంగా వికసిత్ కృషి సంకల్ప అభియాన్

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ జూన్ 10 :** కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ పిలుపు మేరకు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం,ఘంటసాల, వ్యవసాయ శాఖ సంయుక్తంగా మంగళవారం గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ ఆవరణలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ అనే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శాస్త్రవేత్త డా బి. నవీన్, వ్యవసాయ అధికారి సునీల్ పర్యవేక్షణలో రైతులకు వివిధ పంటలలో, సార్వా సాగుకు కావలసిన తగు సూచనలు, నూతన సాంకేతికత పరిజ్ఞానం, ఇతర సంబంధిత విషయాలపై భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి శాస్త్రవేత్తలు, వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు అవగాహన కలిగించారు. తర్వాత శాస్త్రవేత్త డా అనిత రైతులకు ఆయిల్ పామ్ ప్రాముఖ్యత, పద్ధతులు, కలుపు యజమన్యం గురించి వివరించారు. శాస్త్రవేత్త డా నవీన్ నూతన వంగడాలు, వ్యవసాయ నూతన సాంకేతికతపై చర్చ గోష్టి నిర్వహించి వారికున్న సందేహాల మేరకు శాస్త్రవేత్తలు పూర్తిస్థాయిలో నివృత్తి చేశారు.




అంతే కాకుండా కృషి విజ్ఞాన కేంద్రం యొక్క విధులు, భూసార పరీక్షల ప్రాముఖ్యత, పచ్చి రొట్ట ఎరువుల ప్రాముఖ్యత, సార్వ పంటకు అనుకూల వరి రకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమమునకు శాస్త్రవేత్తలు డా. నవీన్, డా. అనిత, డా. పద్మావతి, జిల్లా వనరుల కేంద్రం నుండి జ్యోతి రమణీ, పద్మజ, వ్యవసాయ ఉద్యాన అధికారులు సునీల్, కీర్తి, విఎఎలు, రైతులు పాల్గొన్నారు.

## అమరావతిని దూషిస్తే ఎస్సీ, ఎస్టీ కేసులేంటి..



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అమరావతి పై ఓ టీవి చర్చలో జరిగిన సంభాషణను ఎస్సీ ఎస్టీలకు ముడి పెట్టడం వారిని అవమానించడం కాదా అని జిల్లా మాలమహానాడు నేత దోవా గోవర్ధన్ మంగళవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. అమరావతిని దూషించిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చెయ్యడం ఏంటని అమరావతిలో అందరూ ఎస్సీ ఎస్టీ వాళ్ళే నివసిస్తున్నారా వారే వేశ్య వృత్తి చేస్తున్నారా పోలీసులు ప్రభుత్వం దీనికి జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు.. సాక్షాత్తు రాష్ట్ర హోం మంత్రి ఎస్సీ కులానికి చెందిన మహిళ అనే సంగతి మరిచి పోలీసుల వ్యవహరించడం సరికాదన్నారు. గుంటూరు పోలీసులకు కొత్త రాజ్యాంగం ఏమైన ఉందా... ఎస్సీ ఎస్టీలను రోడ్ల మీద కొట్టడానికి, వాళ్ళను వ్యభిచారులుగా చిత్రీకరంచి అవమా నించడానికి అని ప్రశ్నించారు. మీ రాజకీయ కక్షలకు అట్రాసిటీ కేసులు వాడుకోవడం సరికాదని, ఎస్సీ ఎస్టీలను పోలీసులు రాజకీయ అవసరాలకు వాడుకునే వస్తువులుగా పరిగణించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. పోలీసులు ప్రభుత్వాలు ఈ వైఖరి మార్చుకోవాలని లేదంటే న్యాయస్థానాల్లో సంజాయిషీ చెప్పుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. దళితులను ఈ విధంగా అవమానించిన గుంటూరు పోలీసులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# పాలన చేతకాకనే కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్

**జగ్గయ్యపేట జూన్ 10 మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలను కప్పిపుచ్చుకునేందుకు కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతోందని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ మహిళా నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం జగ్గయ్యపేట పట్టణంలోని స్థానిక వైయస్ఆర్ సీపీ కార్యాలయంలో వారు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ హఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్, నియోజకవర్గ మహిళా అద్యక్షురాలు చల్లా సుశీల, అంగన్ వాడీ విభాగం నియోజకవర్గ అద్యక్షురాలు ధారావత్ శ్యామల తదితరులు మహిళా నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో వరుసగా మహిళలు, చిన్నారుల మీద దాడులు జరుగుతుంటే ఈ ప్రభుత్వం, పోలీసుల్లో ఎందుకు చలనం లేదని ప్రశ్నించారు. అనంతపురంలో ఇంటర్ చదువుతున్న గిరిజన బాలికను బీర్ బాటిల్‌తో కొట్టి చంపితే ఇంతవరకు కదలిక లేదని, తన కుమార్తె కనిపించడం లేదని జూన్ 3వ తేదీనే బాలిక తన్మయి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఆరు రోజుల తర్వాత బాలిక శవమై తేలడం పోలీసుల నిర్లక్ష్యానికి నిదర్శమన్నారు. అనంతపురం జిల్లాలో ఒక దళిత విద్యార్థినిని 14 మంది టీడీపీ యువకులు నెలలపాటు దారుణంగా అత్యాచారం చేసి వేధించినా, నిందితులపై చర్యలేవని నిలదీశారు. ఈ ఘటనలో బాధితురాలికి ఇంతవరకు న్యాయం జరగలేదన్నారు. రాష్ట్రంలో కూటమి పాలనలో మహిళలపై జరుగుతున్న దారుణాలను సాక్షి ఎప్పటికప్పుడు బయటపెడుతుంటే ఈ




ప్రభుత్వానికి వణుకు పుడుతోందని అందుకే సాక్షి మీడియాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టార్గెట్ చేశారని తేల్చి చెప్పారు. శాంతిభద్రతలు పరిరక్షణలో సీఎం చంద్రబాబు, హోంమంత్రి అనిత దారుణంగా విఫలమయ్యారని మండిపడ్డారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారంలో వైసీపీ ప్రభుత్వంలో 30 వేల మంది మహిళలు కిడ్నాప్ కు గురయ్యారని చెప్పిన పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న వారి ఆచూకీ ఎక్కడ పవన్ అంటూ వారు చురకలు అంటించారు. మరో వైపు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన కూటమి ప్రభుత్వం వాటి నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట పట్టణ మహిళా అద్యక్షురాలు షేక్ మున్నీహీరా, నియోజకవర్గ మహిళా నాయకురాళ్ళు పుల్లంశెట్టి పద్మావతి, పత్తిపాటి అన్నమ్మ, దారెల్లి పద్మ, కూచిపూడి కమలమ్మ, సంధ్య, జ్యోతి, దేవకన్న, దేవి, ఆదిలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ట్యాంకర్ల ద్వారా జక్కంపూడికి తాగునీటి సరఫరా

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** వీఎంసీ కమిషనర్ ధ్యాన చంద్ర సోమవారం రాత్రి విడుదల చేసిన ప్రకటనలో జక్కంపూడి ఈఎల్ యస్ ఆర్ ఔట్లెట్‌లో మరమ్మతులు ఉన్న కారణంగా, మంగళవారం ఉదయం, సాయంత్రం తాగునీటి సరఫరా పైప్లైన్ ద్వారా నిలిపి వేస్తున్నారని, అందుకు ప్రత్యామ్నాయంగా వాటర్ ట్యాకర్ల ద్వారా తాగునీటి సరఫరా అందజేస్తామని, బుధవారం ఉదయం యధావిధిగా తాగునీటి సరఫరా పైప్ లైన్ల ద్వారా జరుగును అని తెలిపారు.

## ఎస్‌జిటిలకు మాన్యువల్ కౌన్సిలింగ్ పై హర్షం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు బదిలీలను మాన్యువల్ కౌన్సిలింగ్ విధానంలో జరపడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మద్ది బాబు రాజేంద్రప్రసాద్ ప్రధాన కార్యదర్శి చందోలు వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. ఎస్ జి టి బదిలీ దరఖాస్తు చేసుకునేవారు దాదాపు రెండు వేల పాఠశాలలను ఆన్లైన్ విధానంలో ఆప్షన్లను ఎంపిక చేసుకోవడం కష్టమని వారికి మాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా పాఠశాలల ఎంపిక సులభం అవుతుం దని తెలిపారు. ఉపాధ్యాయుల న్యాయమైన కోరికను సానుకూలంగా పరిష్కరించడానికి చొరవచూపిన మానవవనరులశాఖ మంత్రి లోకేష్‌కి ధన్యవాదాలు తెలియజేశారు. మాన్యువల్ కౌన్సిలింగ్ ను పారదర్శ కంగా నిర్వహించి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు మేలు చేయాలని అధికారులను కోరారు.

## ఆంధ్రప్రదేశ్‌లో రాపిడో కార్యకలాపాల విస్తరణ

**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రముఖ రైడ్‌హైలింగ్ ప్లాట్‌ఫారమ్ అయిన రాపిడో, ఏపీలో తన కార్యకలాపాలను మరింత విస్తరించడంలో భాగంగా, 14 కొత్త నగరాల్లో బైక్ టాక్సీ, ఆటో సేవలను ప్రారంభించింది. ఒంగోలు, విజయనగరం, ఏలూరు, మదనపల్లె, మచిలీపట్నం, చిత్తూరు, శ్రీకాకుళం, భీమవరం, గుడివాడ, నరసరావుపేట, నంద్యాల, తెనాలి, తాడేపల్లిగూడెం, తాడిపత్రి నగరాల్లో ఈ వ్యూహాత్మక విస్తరణతో, రాపిడో ఇప్పుడు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో యాప్ ఆధారిత మొబిలిటీ సేవలను అందిస్తున్నది. ఈ కీలకమైన మైలురాయి ద్వారా, రాపిడో ఏపీలో సౌకర్యవంతమైన, సరసమైన, అందుబాటులో ఉండే ప్రథమ, తుది మైలు రవాణా కోసం వినియోగదారుల ఆదరణ పొందుతున్న ప్రముఖ ప్లాట్‌ఫారమ్‌గా తన స్థానాన్ని మరింత బలపరిచింది.ఇది దేశవ్యాప్తంగా 500 నగరాల్లో సేవలు విస్తరించాలని రాపిడో లక్ష్యంగా పెట్టుకున్న దిశలో ముందుగడ స్థానిక రవాణా వ్యవస్థలను రూపుమాపడంలో సంస్థ దృఢ సంకల్పాన్ని ప్రతిబింబిస్తుంది.

## ఎంఎస్‌ఎంఈల కోసం ఫ్లిప్‌కార్ట్ సమర్థ్ కార్యక్రమం

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశ స్వదేశీ ఈ కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్ నేడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాగస్వామ్యంతో ఎంఎస్‌ఎంఈ ఆన్‌బోర్డింగ్ వర్క్‌షాప్‌ను నిర్వహించింది. స్థానిక చేతివృత్తుల కళాకారులు, నేత కార్మికులు, మహిళా వ్యవస్థాపకులు, స్వయం సహాయక బృందాలకు భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో భాగం కావడానికి వీలు కల్పించడం ద్వారా వారిని శక్తివంతం చేయడం ఈ కార్యక్రమ లక్ష్యం. ఫ్లిప్‌కార్ట్ మార్కెట్‌ప్లేస్‌లోకి ప్రవేశించడానికి, తమ వ్యాపారాలను ఆన్‌లైన్‌లో పెంచుకోవడానికి అవసరమైన పరిజ్ఞానం, సాధనాలను ఎంఎస్‌ఎంఈ ఆన్‌బోర్డింగ్ వర్క్‌షాప్ అందించింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కార్మిక, కర్మాగారాలు, బాయిలర్స్ ఐఎంఎస్ శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎంఎస్‌ఎంఈ అభివృద్ధి సంస్థ చైర్మన్ టి. శివ శంకర పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని రామచంద్రపురంలో నిర్వహించిన ఈ వర్క్‌షాప్, స్వయం ఉపాధి, వ్యవస్థాపకత కోసం స్థానిక సమాజాల సామర్థ్యాలను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఫ్లిప్‌కార్ట్ మార్కెట్‌ప్లేస్ ఆఫర్‌లపై సమాచారాన్ని అందించడంపై ప్రధానంగా దృష్టి సారించి తీర్చిదిద్దిన ఈ వర్క్‌షాప్ లో చేతివృత్తులవారు, నేత కార్మికులు, కళాకారుల సంఘాలకు వారి వ్యాపారాలను పెంచుకోవడానికి జాతీయ మార్కెట్ అవకాశాలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. రామచంద్రపురం నుండి గ్రామీణ మహిళా వ్యవస్థాపకులు, సూక్ష్మ సంస్థలు, మహిళల నేతృత్వంలోని స్వయం సహాయక బృందాలు (ఎస్ హెచ్ జి లు) హాజరైన వర్క్‌షాప్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో భాగస్వామ్యంతో ఫ్లిప్‌కార్ట్ నేతృత్వంలోని ఓరియంటేషన్ వర్క్‌షాప్‌లో పాల్గొన్నాయి. ఈ భాగస్వామ్యంపై ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ చీఫ్ కార్పొరేట్ అఫైర్స్ ఆఫీసర్ రజనీష్ కుమార్ మాట్లాడుతూ, "ఫ్లిప్‌కార్ట్ భారతదేశం అంతటా 1.8 మిలియన్లకు పైగా ప్రజల జీవనోపాధిని ప్రభావితం చేసింది, స్థానిక చేతివృత్తులవారు, గ్రామీణ మహిళా వ్యవస్థాపకులను మా సమర్థ్ కార్యక్రమం ద్వారా ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ తో కొత్త వృద్ధి అవకాశాలను అందించడం ద్వారా వారికి మద్దతు ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తోంది అన్నారు.

## ఐటిఐ పరీక్షలకు దరకాస్తుల స్వీకరణ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఐ టి ఐ (క్రాఫ్ట్ మెన్ ట్రైనింగ్ స్కీం) కింద జూలై–2025 నెలలో జరగనున్న ఏఐటీటీ పరీక్షలకు హాజరయ్యే అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణకు నోటిఫికేషన్ జారి చేసినట్లు పారిశ్రామిక శిక్షణా సంస్థ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. 1. 2023–25 (2 సం.ల కోర్సులలో 2వ సం.)2. 2024–26 (2 సం.ల కోర్సులో మొదటి సం.)3. 2024–25 (ఒక సం./6 నెలల కోర్సు)పైన తెలిపిన కోర్సులు చదువుతున్న అర్హత గల విద్యార్థులు పరిక్షలకు దరకాస్తు చేసుకోవచ్చని, దరకాస్తుల నమోదు ప్రక్రియ గడువు ఈ నెల 26 నుండి జులై 3 వరకు ఉంటుందని సంస్థ డైరెక్టర్ తెలిపారు. మరిన్ని వివరాల కొరకు ప్రభుత్వ, ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణా సంస్థ ప్రిన్సిపాల్‌ను సంప్రదించవలసిందిగా తెలపడమైనది.



## బాల్య వివాహాలను ప్రోత్సహించకండి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** బాల్యం వివాహాలను ఎవరు ప్రోత్సహించకూడదని, బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని సర్పంచ్ దాసరి విజయకుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పులిగడ్డ గ్రామపంచాయతీ కార్యాలయంలో కిశోరి వికాసం కార్యక్రమంలో బాల్యవివాహాల పై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సర్పంచ్ మాట్లాడుతూ చిన్న వయస్సు నుండి పిల్లలను క్రమశిక్షణలో పెంచాలని వారికి చదువు విషయంలో శ్రద్ధ వహించి,పిల్లలను బాధ్యతగా ఉండేలా చిన్న వయస్సు నుండి నేర్చుకోవాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి బి.అనిత మాట్లాడుతూ చిన్న వయస్సు నుండి గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి మనకు ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు.కిషోర్ బాలికలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ నవ్య, ఏఎన్ఎం సుగుణ, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్,పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముగిసిన కిషోర్ బాలికల వేసవి సదస్సులు




**మొవ్వ (జూన్ 10) మేజర్ న్యూస్:** మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్ వాడి కేంద్రాలలో నిర్వహిస్తున్న కిషోర్ బాలికల వేసవి అవగాహన సదస్సులు మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా మండల కేంద్రమైన మొవ్వ -2 అంగన్ వాడి కేంద్రంలో కిషోర్ బాలికల బాలికలకు వారి తల్లులకు బాల్యవివాహాలు, విద్య యొక్క ప్రాముఖ్యత, 1098 టోల్ ఫ్రీ నెంబర్ గురించి సూపర్వైజర్ వై పుణ్యవతి అవగాహన కల్పించారు. ఏఎన్ఎం ఎం జ్యోతి, సిహెచ్ నీలిమ, ఆశా వర్కర్ సువార్తరాణి, కిషోర్ బాలికలు వారి తల్లులు పాల్గొన్నారు.

## యలమర్రు అంగన్ వాడి కేంద్రంలో..



**పెదపారుపూడి జూన్ 10 మేజర్ న్యూస్ :** కిశోర వికాసానికి సంబంధించి గత నలభై రోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమాలు మంగళవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా మండల పరిధిలోని యలమర్రు అంగన్ వాడి కేంద్రంలో కిశోర వికాసానికి సంబంధించిన ముగింపు కార్యక్రమాలు నిర్వహించారు. కిశోర బాలికలకు ఈ సందర్భంగా వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించారు. అలాగే అంగన్ వాడి కేంద్రం పరిధిలో ర్యాలీ చేశారు గత మే నెల 2వ తేదీ నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమాలు మంగళవారంతో ముగిశాయి.అప్పటి నుండి ప్రతి మంగళ, శుక్రవారాలలో కిశోర వికాసం కార్యక్రమాలను ప్రత్యేకంగా అంగన్ వాడి కేంద్రాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమాల ముగింపు సందర్భంగా బాల్యవివాహాలు వలన కలిగే నష్టాలు, పౌష్టికాహారం వల్ల కలిగే ప్రయోజనాలను కిశోర బాలికలకు వివరించారు. ప్రతి ఒక్క బాలిక చదువుకోవడం ద్వారా ఉన్నత విద్యావంతురాలుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, మహిళా పోలీసు, ఆశా వర్కర్లు, అంగన్ వాడి కార్యకర్తలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## పమిడిముక్కలలో కిశోర వికాసం ముగింపు



**పమిడిముక్కల జూన్ 10 మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పమిడిముక్కలలో మంగళవారం కిశోర వికాసం ముగింపు కార్యక్రమాన్ని అంగన్వాడి కేంద్రంలో నిర్వహించారు. 40 రోజులుగా జరుగుతున్న కార్యక్రమాలు మంగళవారంతో ముగిసాయని ఐసిడిఎస్ సూపర్ వైజర్ బి. ఉష ఈ సందర్భంగా తెలిపారు. ముగింపు కార్యక్రమంలో భాగంగా గత నెల రోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమాల వివరాలను వివరించారు. బాల్య వివాహాలు, బాలల హక్కులు, పౌష్టికాహారం తదితర విషయాలపై తెలిపిన వివరాలను సక్రమంగా వినియోగించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ సంరక్షణ కార్యదర్శి డి. స్రవంతి, అంగన్ వాడి కార్యకర్తలు, సిబ్బంది, కిశోర బాలికలు, తల్లులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల్లో కిశోర బాలికలకు ఆటలపోటీలు, బహుమతులు







**గుడ్లవల్లేరు జూన్ 10 మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలంలోని అంగన్వాడీ కేంద్రాలలో గుడివాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో కిశోర బాలికా వికాసం వేసవి శిక్షణా కార్యక్రమాలు మంగళవారం ముగిసాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సూపర్వైజర్ వాణి పాల్గొని బాల్య వివాహాల వలన కలిగే దుష్ప్రయోజనాలు, నివారణపై బాలికలకు, తల్లిదండ్రులకు అవగాహన చేసారు. గుడ్లవల్లేరు-2, 8 సెంటర్లలో అంగన్వాడీ కార్యకర్తలు సునీత, నాగరాజకుమారిలు కిశోర బాలికలకు ఆటలపోటీలు నిర్వహించి, బహుమతులు అందచేసారు.

గుడ్లవల్లేరు, కౌతరం, డోకిపర్రు సెక్టార్లలో అంగన్వాడీ కేంద్రాల్లో కిశోర బాలికా వికాస వేసవి శిక్షణ ముగింపు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు, కిశోర బాలికలు, తల్లులు పాల్గొన్నారు.

# కిశోర వికాసం ముగింపులో విద్యార్థినికి సన్మానం



**పెదపారుపూడి జూన్ 10 మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వెంట్రప్రగడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి అధ్యక్షతన వేసవిలో కిశోర వికాసం శిక్షణ శిబిరం ముగింపు వేడుకలు జరిగాయి. సూపర్ వైజర్ శివనాగమణి ఆధ్వర్యంలో గత నెల 2వ తేదీ నుండి జూన్ 10వ తారీఖు వరకు ప్రతి మంగళవారం శుక్రవారం కిషోర్ బాలికలకు వివిధ అంశములపై అవగాహన కలిగించారు. బాల్యం వివాహాల వల్ల కలిగే నష్టాలను గురించి కిషోర్ బాలికల తల్లిదండ్రులకు కిశోర బాలికల కు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి కార్యకర్తలు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, మహిళా పోలీసు పావని, గొరిపర్తి రవికుమార్, పొనుగోటి సత్యనారాయణ, ఎంపీటీసీ జాజుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిశోర బాలికలకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. గత మార్చిలో జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ప్రథమ స్థానం సాధించిన గొరిపర్తి మానస కృష్ణ శ్రీ ని ఈ సందర్భంగా సన్మానం చేశారు. అనంతరం మన అంగన్ వాడి పిలుస్తోంది కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు.

# పోలిశెట్టిపాడు జడ్పీ హైస్కూల్ విద్యార్థినికి షైనింగ్ స్టార్ అవార్డు



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని పోలిశెట్టిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కొప్పుల మమత ప్రభుత్వం నిర్వహించిన "షైనింగ్ స్టార్ అవార్డ్స్ 2025"లో ఎంపికై, పాఠశాలకు గౌరవాన్ని తెచ్చిపెట్టింది. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో తిరువూరు డివిజన్ స్థాయిలో 583 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన మమత శ్రీ ఈ అవార్డుకు ఎంపికైందని ప్రధానోపాధ్యాయులు పి.శోభన్ బాబు తెలిపారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సోమవారం (జూన్ 9) జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర (ఆరోగ్య), కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖా మంత్రి వై. సత్య కుమార్ యాదవ్, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, బోండా ఉమామహేశ్వర రావు, జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా, విద్యాశాఖ అధికారి సుబ్బారావు లు మమత శ్రీకి ప్రశంసా పత్రం, మెడల్, రూ. 20,000 నగదు బహుమతి చెక్కును అందజేశారు. గత ప్రధానోపా ధ్యాయులు జి. రామయ్య మార్గదర్శకత్వంలో ఉపాధ్యాయ బృందం అందించిన నాణ్యమైన విద్య, ప్రోత్సాహం వల్లే ఈ విజయం సాధ్యమైందని రాష్ట్ర ఎస్సీ కమిషన్ డైరెక్టర్ వాసం మునియా, గ్రామ సర్పంచ్ బి. చిట్టిబాబు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ కె. నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయ సిబ్బందిని, మమత శ్రీని అభినందించారు. ఈ విజయం పాఠశాల ఖ్యాతిని మరింత పెంచడమే కాకుండా, ఇతర విద్యార్థులకు ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు ప్రేరణగా నిలుస్తుందని ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శోభన్ బాబు ఆనందం వ్యక్తం చేశారు.

# హరి ప్రసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు



**పామర్రు జూన్ 10 మేజర్ న్యూస్ :** జనసేన పార్టీఅధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాజకీయ వ్యవహారాల కార్యదర్శి, శాసనమండలి సభ్యులు పిడుగు హరి ప్రసాద్ కు మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పామర్రు నియోజకవర్గానికి చెందిన పలువురు జనసేన నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, కృష్ణాజిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి అంబటి రాజలక్ష్మి, పామర్రు మండల అధ్యక్షులు గుంప గంగాధరరావు, రాపర్ల ఎంపీటీసీ సభ్యులు కూనప రెడ్డి సుబ్బారావు, నూశెట్టి పవన్, కొప్పురాతి శ్రీకాంత్ తదితరులు హరిప్రసాద్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.





హరి ప్రసాద్ కి తంబళ్ళ పల్లి రమాదేవి జన్మదిన శుభాకాంక్షలు

**నందిగామ, మేజర్ న్యూస్:** జనసేన పార్టీ అధ్యక్షులు,డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ రాజకీయ వ్యవహారాల కార్యదర్శి, శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ విప్ పిడుగు హరి ప్రసాద్ జన్మదినం సందర్భంగా గురువారం, గుంటూరు జిల్లా, మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో పిడుగు హరి ప్రసాద్ ని జనసేన నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్ళపల్లి రమాదేవి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గ జనసేన నాయకులు తోట సాయి, కొట్టె బద్రి, నరసింహారావు పాలెం గ్రామ అధ్యక్షులు బోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఘనంగా బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు

## కేక్ కటింగ్ చేసే స్వీట్లు పంపిణీ చేసిన గద్దె క్రాంతి



**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** సినీ నటులు, హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ 65వ జన్మదిన వేడుకలు మంగళవారం సాయంత్రం 15వ డివిజన్ పడవల రేవు సెంటర్ వద్ద కుర్రా కృష్ణ కాంత్ (నాని) ఆధ్వర్యంలో ఘనంగా నిర్గహించారు. ఈ వేడుకలకు టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ హాజరై కేక్ కటింగ్ చేసి బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ తన నటనా సామర్థ్యాలతో లక్షలాది మంది అభిమానుల సంపాదించుకు న్నారన్నారు. తండ్రి ఎన్టీఆర్ లాగానే నటనతో పాటు రాజకీయంగా కూడా తన ఉనికిని చాటుకుంటూ హిందూపురం ప్రజల మనసు గెలుచుకొని ఎమ్మెల్యేగా వారికి సేవలు అందిస్తున్నారన్నారు. బాలకృష్ణ పుట్టినరోజుకు కొన్ని రోజుల ముందుగా ప్రతిష్టాత్మక పద్మభూషణ అవార్డు అందుకోవటం నందమూరి బాలకృష్ణ అభిమానుల ఆనందానికి హద్దులు లేవన్నారు. బాలకృష్ణ మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని గద్దె క్రాంతి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చెరుకూరు మురళి, గాదిరెడ్డి అమ్ములు, కంటిపూడి శేషుబాబు, నందమూరి పూర్ణచంద్రరావు, అప్పు, బాలరాం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నటసింహ నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో...



**నందిగామ, జూన్ 10, మేజర్ న్యూస్ :** సినీ హీరో, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను నటసింహ నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో రైతు పేటలోని టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షుడు కొత్త మొగిలేశ్వరరావు, చావా సతీష్ ఏర్పాటు చేసిన కేక్ ను నందిగామ మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణకుమారి కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సినీ రంగంలో శతాధిక చిత్రాల హీరోగా నందమూరి బాలకృష్ణ నిలిచారని.. చారిత్రాత్మక, పౌరాణిక, జానపద, సోషియా ఫాంటసీ చిత్రాలలో ప్రేక్షకులను అలరించడమే కాకుండా రాజకీయరంగం లోనూ రాణిస్తూ హిందూపురం హ్యాట్రిక్ శాసనసభ్యుడిగా ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారని కొనియాడారు. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్ గా సామాజిక రంగంలో బాలయ్య చేస్తున్న కృషి అభినందనీయమని ప్రజల ఆధారాభిమానాలకు గుర్తుగా పద్మభూషణ్ అవార్డు ఆయన అందుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షుడు వడ్డెల్లి సాంబశివరావు టౌన్ పార్టీ ప్రెసిడెంట్ ఏచూరి రాము, మండల పార్టీ ప్రెసిడెంట్ వీరంకి వీరస్వామి, డివిఆర్ హాస్పటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి యనగాల నూకానమ్మ, కౌన్సిలర్ అచ్చి దివ్య, పార్టీ నేతలు యండ్రపల్లి శ్రీనివాసరావు, పంగా సతీష్, కొండూరు వెంకట్రావు, కత్రోజు శ్రీనివాసచారి, కాసర్ల లక్ష్మీనారాయణ, అమరనేని ఆషా, రాటకొండ కోటేశ్వరరావు, సజ్జా అజయ్, చింతోటి మౌళి, జంపాని కిరణ్, నవీన్, ఉన్నం సాయి చందు, మనబోతుల శ్రీరామ్, కోట రాజు, గోపు పూర్ణ, పల్లెపాక శ్రీను, గూడపాటి జగదీష్, గర్మిడి సురేష్, అసీం తదితరులు పాల్గొన్నారు.



## విప్ సౌమ్య కార్యాలయంలో..

**నందిగామ, జూన్ 10, మేజర్ న్యూస్ :** హిందూపూర్ శాసనసభ్యులు, పద్మ భూషణ్, నందమూరి నటసింహం బాలకృష్ణ 65 వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా తెదేపా నేతలు నిర్వహించారు. బాలయ్య బాబు పుట్టినరోజు వేడుకలలో భాగంగా నందిగామ పట్టణం కాకాని నగర్ ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో మంగళవారం నాడు కేకు ను కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు తమ్ముళ్లు కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, తెదేపా నేతలు, కార్యకర్తలు, బాలకృష్ణ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కరుకు వినతిచేసిన వైఎస్సార్సీపీ మహిళలు

**గుడ్లవల్లేరు జూన్ 10 మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన విధంగా బాబు పాలనలో మహిళలకు, బాలికలకు భద్రత కరువైందంటూ మంగళవారం జిల్లా కేంద్రం మచిలీపట్నంలో అంబేద్కర్ విగ్రహానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కృష్ణాజిల్లా మహిళా కార్యకర్తలు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడివాడ నియోజకవర్గం గుడ్లవల్లేరు నుండి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మట్టా కమల, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు మాజీ డైరెక్టర్ పడమటి సుజాత, జిల్లా వైఎస్సార్సీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోటప్రోలు నాగు, పడమటి నాంచారయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

## నిమ్మకూరులో ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు





**పామర్రు జూన్ 10 మేజర్ న్యూస్:** పామర్రు మండల పరిధిలోని నిమ్మకూరు ముద్దుబిడ్డ, హిందూపురం శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను నందమూరి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మంగళ వారం ఘనంగా నిర్వహించారు.

ముందుగా ఇప్పించారు గ్రామంలోని ఎన్టీఆర్– బసవతారకం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విగ్రహాల వద్ద చిన్నారులతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పామర్రు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు మహి ళల ఆధ్వర్యంలో బాలకృష్ణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు లాజరస్, గుత్తికొండ పద్మ, చాట్ల పున్నమ్మ, చలసాని శ్రీదివ్య, ఆరుమళ్ళ అనిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ పిలుస్తోందిలో భాగంగా ర్యాలీ

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** అంగన్వాడీ పిలుస్తోంది రా కార్యక్రమంలో భాగంగా మంగళవారం అంగన్వాడీ కార్యకర్తలు అంగన్వాడి చిన్నారులు ర్యాలీ నిర్వహించారు చల్లపల్లి మండలం లక్ష్మీపురం ఐసిడిఎస్ సెక్టార్ పరిధిలోని సచివాలయం మూడు పరిధిలో అంగన్వాడి పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు రామానగరం పురవీధులలో ర్యాలీ నిర్వహించి చిన్నారులను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని కోరారు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఇస్రాంతమ్మ అంగన్వాడీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ఐసిడిఎస్ ముద్రించిన కరపత్రాలు పంపిణీ చేశారు విద్యకు పునాది అంగన్వాడీ కేంద్రాలని అంగన్వాడీ కేంద్రాల ద్వారా చదువుకున్న ఎందరో నేడు ఉన్నత స్థాయిలో ఉన్నారని అంగన్వాడీ కేంద్రాలలో అక్షరాలు దిద్దడం నేర్పటమే కాకుండా జ్ఞాన శక్తి పెంపొందించడం జరుగుతుందన్నారు ప్రైవేట్ స్కూళ్ల కన్నా అంగన్వాడీ కేంద్రాలు అన్ని సదుపాయాలతో నెలకొల్పడం జరిగిందని ప్రైవేట్ స్కూళ్ళకు దీటుగా అంగన్వాడీలలో విద్యను అందించడం జరుగుతుందన్నారు ప్రజలు వారి పిల్లలను అంగన్వాడీలో చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగపర్చుకోవాలని కోరారు ఈ ర్యాలీలో అంగన్వాడీ కార్యకర్తలు సుజాత సరిత లీలావతి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విజయ జూనియర్ కళాశాల విద్యార్థినికి షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డు



**చల్లపల్లి మేజర్ న్యూస్:** విజయ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం సీఈసీ గ్రూపులో అత్యధిక మార్కులు సాధించిన వంగర పావని మచిలీపట్నంలో సోమవారం ప్రభుత్వం వారు నిర్వహించిన షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డుల కార్యక్రమంలో కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ గంగాధర్ రావు, జెసి గీతాంజలి శర్మ, డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, ఆర్ఐఓ సాల్మన్ రాజుల చేతుల మీదుగా ప్రతిభా అవార్డును అందుకు న్నారు. సీఈసీ గ్రూపులో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం (965/1000) సాధించిన వంగర పావని కి కళాశాల కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్, ప్రిన్సిపాల్ షేక్ అబ్దుల్ రహీమ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పెమ్మసాని రమేష్ బాబు, అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

## అధికారులు హాజరు కాకుంటే సమస్యలు ఎవరికి చెప్పాలి



**పమిడిముక్కల జూన్ 10 మేజర్ న్యూస్ :** అధికారులు సమావేశాలకు సక్రమంగా హాజరు కాకపోతే సమస్యలు ఎవరికి చెప్పాలంటూ పలువురు ఎంపీటీసీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పమిడిముక్కల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కాసాని వేద సుప్రజ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పలువురు అధికారులు కాకపోవడంపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయాలని ఎండిఓ వీర్ల సీతారామరాజును సభ్యులు కోరారు. కాగా పలు శాఖల అధికారులు బదిలీలలో భాగంగా కౌన్సిలింగ్ కు వెళ్ళటం వలన హాజరు కాలేదని, అయినప్పటికీ ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని ఎండిఓ సమాధానం ఇచ్చారు. అలాగే తహసిల్దార్ సమావేశానికి హాజరు కాకపోవడంతో రెవిన్యూ కి సంబంధించిన సమస్యలు ఎవరికి చెప్పాలంటూ కూడేరు ఎంపీటీసీ సభ్యుడు ఆదిశేషు ప్రశ్నించారు. అక్రమంగా చెరువు తవ్వుతున్నారంటూ గ్రామస్తుల నుండి ఫిర్యాదులు అందడంతో తవ్వకం పనులను నిలిపివేశామని సభ్యులకు ఎండిఓ సీతారామరాజు తెలిపారు. ఈ సమావేశంలో హాజరైన వివిధ శాఖల అధికారులతో ఎంపీపీ వేద సుప్రజ ఆయా శాఖల పనితీరుపై విశ్లేషణ జరిపారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు, పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

## నాంచారయ్యకు పలువురి నివాళి



**పామర్రు జూన్ 10 మేజర్ న్యూస్ :** పామర్రు టౌన్‌లో తెలుగు దేశం పార్టీ నాయకుడు రావూరి నాంచారయ్య (నాని) మరణించగా ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా సోదరుడు వర్ల చైతన్య, పార్టీ నాయకులు చాట్ల రమేష్, శ్రీనివాసరావు తదితరులు నాంచారయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

## అంగన్ వాడి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహణ



**పెదపారుపూడి జూన్ 10 మేజర్ న్యూస్:** అంగన్ వాడి పిలుస్తోంది రా.. కార్యక్రమంలో భాగంగా పెద పారుపూడి-1 సెంటర్ లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆటపాటలతో కూడిన విద్యను అభ్యసింప చేయటం, పౌష్టిక ఆహారాన్ని అందించడం విజ్ఞానకరమైన బోధనను అందించడం వంటి కార్యక్రమాలు అంగన్ వాడి కేంద్రాలలో నిర్వహిస్తున్నామని, మూడు సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ అంగన్ వాడి కేంద్రాలలో చేర్పించాలని కోరుతూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల ఇంటింటి ఇలవేల్పు ఉప్పలమ్మ



**గుడ్లవల్లేరు జూన్ 10 మేజర్ న్యూస్ :** తెలుగు రాష్ట్రాల్లో ఇంటింటి ఇలవేల్పుగా శ్రీ ఉప్పలమ్మ తల్లి విలాసిల్లుతుందని వేద పండితుడు కె.నరసయ్య అన్నారు. చంద్రాల శివారు సింగలూరులో శ్రీ ఉప్పలమ్మ తల్లి సంబరాల్లో భాగంగా శ్రీ యల్లమ్మ తల్లి అమ్మవారి కల్యాణ మహోత్సవాన్ని మంగళవారం నరసయ్య బృందం చేతుల మీదుగా చేపట్టారు. తెలంగాణా సంప్రదాయ పద్ధతిలో నిర్వహించే ఈ సంబరాల్లో భక్తులు భక్తి ప్రపత్తులతో పాల్గొని తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు.

## మహిళలను అవమానించిన రాక్షసులను శిక్షించాలి



**బంటుమిల్లి మేజర్ న్యూస్:** అమరావతి మహిళలను అవమానించిన రాక్షసులను కఠినంగా శిక్షించాలని మంగళవారం స్థానిక లక్ష్మి పురం సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మహిళలు ధర్నా నిర్వహించారు. మహిళలు ప్లే కార్డుల ప్రదర్శనతో సాక్షి మీడియాని రద్దు చేయాలని, వైయస్ జగన్మోహన్ రెడ్డి డౌన్ డౌన్, వై.ఎస్ భారతి మౌనం వీడాలని నినాదాలు చేశారు. అనంతరం సాక్షి ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అమరావతి రాజధాని నిర్మాణం కోసం వేలాది ఎకరాలు ఇచ్చిన మహిళలను కించపరిచిన కిరాతకులపై కఠిన చర్య తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దాసరి కరుణ జ్యోతి, నారగాని శ్రీదేవి, ఆకునూరి జయలక్ష్మి, జరీనా, బీసీ చైర్మన్ బొర్రా కాశి విశ్వేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు వీరబాబు, ఎస్సీ నాయకులు ఆకునూరి రత్నకుమార్, నజీర్,ఎండి బాజన్, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ ప్రారంభం

### వైద్యాధికారి డాక్టర్ నిఖితాప్రసాద్

**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఘంటసాల పాలెం ప్రాథమిక వైద్యశాల ఆవరణలో నేడు 11 గం"కు బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనం స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ ప్రారంభించనున్నట్లు ఘంటసాల పాలెం ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ యు. నిఖితాప్రసాద్ మంగళవారం తెలిపారు. డాక్టర్ నిఖితా ప్రసాద్ మాట్లాడుతూ ఈ భవనం నేషనల్ హెల్త్ మిషన్ 15వ ఆర్థిక సంఘం హెల్త్ గ్రాంట్ రూ 50 లక్షలతో అత్యంత నాణ్యత ప్రమాణాలతో నూతనంగా నిర్మించబడింద అని తెలిపారు. ఈ భవన ప్రారంభాన్ని జయప్రదం చేయాలని ఆమె కోరారు. ఆమెతోపాటు ఎం పి హెచ్ ఓ భాస్కర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# సాక్షి మీడియాను రాష్ట్రంలో నిషేధించాలంటూ గన్నవరంలో మహిళల నిరసన ర్యాలీ



**గన్నవరం, జూన్ 10, మేజర్ న్యూస్ :** రాజధాని అమరావతి ప్రాంత మహిళలను ఉద్దేశించి సాక్షి టీవీ ఛానల్ లో కృష్ణంరాజు అనే జర్నలిస్ట్ తీవ్ర అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడంపై గన్నవరం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి మహిళా నేతలు నిరసన ర్యాలీ చేపట్టి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు నేతృత్వంలో గన్నవరంలోని వారి క్యాంప్ కార్యాలయం నుండి బస్టాండ్ మీదుగా గాంధీ బొమ్మ సెంటర్ వరకు మంగళవారం ఉదయం గన్నవరం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి మహిళా నేతలు సాక్షి మీడియాను బ్యాన్ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన ర్యాలీ చేపట్టారు. రాజధాని గురించి, అక్కడి మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా 'వేశ్యలు' అంటూ చేసిన దారుణమైన వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. రాజకీయ, మీడియా ముసుగులో సాగుతున్న ఇలాంటి వికృత చేష్టలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు గన్నవరం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి మహిళా నేతలు తెలిపారు. "తన సొంత మీడియా చానల్ ద్వారా జరిగిన ఈ దారుణాన్ని ఒక మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ఇప్పటికీ ఖండించకపోవడం, స్త్రీ జాతికి క్షమాపణ చెప్పకపోవడం మరింత విచారకరమని అన్నారు. ఆడబిడ్డలను గౌరవించే సంస్కృతి మనదనీ, స్త్రీమూర్తులను ఆరాధించే సమాజం మనదనీ, ముఖ్యంగా మన తెలుగు ప్రజల విషయానికి వస్తే ఆడబిడ్డను, అమ్మను ఎంతో ఆదరణతో చూస్తామని, అలాంటి మన రాష్ట్రంలో రాజకీయ కక్షతో, మీడియా విశ్లేషణల పేరుతో నిస్సిగ్గుగా ఏకంగా మన తల్లులు, చెల్లెళ్లపై దారుణ వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరమని తెలిపారు. రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి, కృష్ణా జిల్లా అంగన్వాడీ & డ్వాక్రా విభాగం అధ్యక్షురాలు పొదిలి లలిత, గన్నవరం నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు మేడేపల్లి రమ తదితరులు మాట్లాడుతూ సాక్షి యాజమాన్యం, మహిళల పట్ల నీచంగా మాట్లాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అమరావతిపై కక్షతో భూములు ఇచ్చిన తల్లుల గురించి ఇంత నీచంగా మాట్లాడుతారా? అంటూ ప్రశ్నించారు. తెలుగింటి ఆడబిడ్డలపై అనుచిత వ్యాఖ్యలు చేయించిన సాక్షి ఛానల్‌ను మూసివేయాలని డిమాండ్ చేశారు. నంతరం సాక్షి దినపత్రిక ప్రతులను దగ్ధం చేశారు. కాగా రెండు రోజుల క్రితం సాక్షి మీడియాలో మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసి, మహిళల మనోభావాలు దెబ్బతినే విధంగా చేసినందుకు కొమ్మినేని శ్రీనివాస్, కృష్ణంరాజులపై గన్నవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విషయం విధితమే. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యనారాయణ ప్రసాద్ (సూర్యం), రాష్ట్ర టీడీపీ వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి గూడవల్లి నరసింహారావు (నరసయ్య), రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి, కృష్ణాజిల్లా అంగన్వాడి, డ్వాక్రా విభాగం అధ్యక్షురాలు పొదిలి లలిత, గన్నవరం నియోజకవర్గ తెలుగు మహిళా అధ్య క్షురాలు మేడేపల్లి రమ, గన్నవరం నియోజకవర్గ అంగన్వాడీ, డ్వాక్రా విభాగం అధ్యక్షురాలు కంభంపాటి లక్ష్మీనరసమ్మ, విజయవాడ రూరల్ మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు నెక్కంటి శ్రీదేవి, కృష్ణాజిల్లా అంగన్వాడీ, డ్వాక్రా విభాగం అధికారి ప్రతినిధి బుస్సే సరిత, ఆళ్ల దమయంతి, వల్లభనేని నాగమణి, గుడ్డేటి సుమతి, నూతి సుభాషిని, మల్లేశ్వరి, లావణ్య, నాగ శిరోమణి, బి.సుకన్య, కొడాలి ధనలక్ష్మి, దాసరి రమాదేవి, సాయి, కోనేరు రమామణి బోడపాటి శ్రీదేవి, జాస్తి రేణుక, ఈలప్రోలు పార్వతి, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.



## సాక్షి ఛానల్ నిషేధించాలంటూ.. తెలుగు మహిళల నిరసన

**పామర్రు జూన్ 10 మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో సాక్షి ఛానల్, పత్రికలను నిషేధించాలని తెలుగు మహిళలు పామర్రు లో నిరసన వ్యక్తం చేశారు. పామర్రు లోని ఎన్టీఆర్ సర్కిల్ కూడలి వద్ద తెలుగు మహిళలు పెద్ద ఎత్తున సాక్షి ఛానల్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జగన్మోహన్ రెడ్డి, భారతీరెడ్డి బహిరంగ క్షమాపణలు చెప్పాలని, కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణంరాజుల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సాక్షి దినపత్రిక ప్రతులను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ నాయకులు గుత్తికొండ పద్మ, బిఏఎం లాజరస్, బావురపల్లి పద్మజ, ఆరుమళ్ళ అనితారెడ్డి చలసాని శ్రీ దివ్య, చాట్ల పున్నమ్మ, బొప్పన స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## పాపవినాశనంలో సబ్సిడీపై వరి విత్తనాలు పంపిణీ



**ఘంటసాల, మేజర్ న్యూస్:** రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ మంగళవారం పేర్కొన్నారు. మండల పరిధిలోని పాపవినాశనం గ్రామం వద్ద వ్యవసాయ శాఖ సబ్సిడీపై అందించిన వరి విత్తనాలను ఎమ్మెల్యే రైతులకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ధాన్యం అమ్మిన 48 గంటల్లోపు ప్రభుత్వం నగదు జమ చేసిందన్నారు. సర్పంచ్ కుంపటి అనిత, ఘంటసాల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీకాకుళం ఎంపీటీసీ తాటికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), నీటి సంఘాల అధ్యక్షులు బోయిన నాగేంద్ర, తహసీల్దార్ విజయ ప్రసాద్, ఏడిఏ శ్యామల, ఏవో మురళీకృష్ణ, పంచాయతీ కార్యదర్శి అన్వర్ షరీఫ్, సచివాలయ ఉద్యోగులు, రైతులు పాల్గొన్నారు.

# గుడివాడను ప్రగతి పథంలోకి తీసుకెళుతున్నాం...



**నందివాడ మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం వచ్చేనాటికి అన్ని రంగాల్లో అగాధంలో ఉన్న గుడివాడ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఒక్క ఏడాది కాలంలోనే నందివాడ మండలంలో రూ.6.45 కోట్లతో అభివృద్ధి పనులను పూర్తి చేయడమే నిదర్శనమన్నారు. నందివాడ మండలంలోని జనార్ధనపురం, నందివాడ, తుమ్మలపల్లి,తమిరిశ, రుద్రపాక, ఇలపర్రు గ్రామాల్లో రూ.2.86 కోట్లతో నిర్మాణం పూర్తి చేసుకున్న 33 బీటీ, సిసి రోడ్లను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మంగళవారం ప్రారంభించారు. సి సి రోడ్లను ప్రారంభించేందుకు గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యే రాముకు తీన్మార్ డప్పుల మధ్య టపాసులు కాలుస్తూ....గజమాలలు వేస్తూ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామస్తులతో కలిసి రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే రాము.... ప్రతిచోట ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడుతూ బాగున్నారా అంటూ పలకరించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జరిగిన సభల్లో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ఒక్క నందివాడ మండలంలోని రూ.6.45 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేశామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చెప్పారు. నేడు ప్రజలందరితో కలిసి నందివాడ మండలంలో రోడ్ల పండగను నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చేనాటికి ఆగాదం మాదిరి ఉన్న గుడివాడ నియోజకవర్గ పరిస్థితులను ప్రస్తుతం ప్రగతి పథంలోకి తీసుకొచ్చామని....రాబోవు నాలుగేళ్లలో అభివృద్ధి చెందిన గుడివాడ ను మనందరం చూస్తామని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. రాబోవు రోజుల్లో రోడ్లు లేని గ్రామాలు అనేవి ఉండవని ఆయన స్పష్టం చేశారు. బూతులు తిట్టుకుంటే ప్రజలకు మంచి జరుగుతుందా అని ఆయన ప్రశ్నించారు?. రాజకీయ విమర్శలను నేను పట్టించుకోనని, నమ్మి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేలా పనిచేస్తానని ఎమ్మెల్యే రాము అన్నారు. సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన పి.4 అనేది ప్రపంచంలోనే ఎంతో గొప్ప కార్యక్రమం అని, పి.4 వల్ల కలిగే ప్రయోజనాలు, కుటుంబాలకు జరిగే మంచిని రాబోవు రోజుల్లో మనందరం చూస్తామని ఎమ్మెల్యే రాము అన్నారు. శంకుస్థాపన కార్యక్రమాల్లో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవి, మండల టీడీపీ అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, డి.సి చైర్మన్ యార్లగడ్డ రవి, సీనియర్ టీడీపీ నాయకులు ఆరేకపూడి రామశాస్త్రులు, చేకూరు జగన్ మోహన్ రావు, ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వేములపల్లి కోదండ రామయ్య,ఎండిఓ పి.మల్లేశ్వరి,పంచాయతీ రాజ్ ఏఈ సూరిబాబు, డీఈ బి.రవి, తాసిల్దార్ గురుమూర్తి రెడ్డి, జనార్ధనపుర టీడీపీ నాయకులు రాఘవరెడ్డి, అంజిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి,పుల్లారెడ్డి బాబి, దాసు, సురేష్, కోటేశ్వరరావు, అజయ్,విజయ్, సరిపల్లి ఉమామహేశ్వర్ రెడ్డి, గొంగళ్ళ వెంకటేశ్వర్లు, నందివాడ గ్రామ టీడీపీ నాయకులు దారం శ్రీనివాసరావు,నెరుసు నాగరాజు, కూటమి నాయకులు, పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధిపై విషం కక్కుతున్న వైసీపీ కాల నాగులు




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం నియోజకవర్గం తెలుగు మహిళల ఆధ్వర్యంలో మహిళలను కించపరిచే విధంగా వార్తలు రాసిన సాక్షి మీడియాను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళలు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం ఎదుట ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేసి సాక్షి న్యూస్ పేపర్లను దగ్ధం చేసి పలువురు మహిళలు, మాట్లాడుతూ రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షణగా వస్తున్న తరుణంలో వైసిపి అమరావతిపై విషం జి ముతూ రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేయాలి అనేటటువంటి ఉద్దేశంతోనే మరల అమరావతిపై బురద జల్లేటటు వంటి కార్యక్రమంలో భాగమే జగన్మోహన్ రెడ్డి మైండ్ గేమ్ అని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. నేరాలు నియంత్రణలో ఉండి, మహిళలు కూటమి ప్రభుత్వంలో సురక్షితంగా జీవిస్తున్నారు. ఆర్థికంగా రాష్ట్రం బలోపేతం అవుతున్న తరుణంలో మహిళా లోకంలో చిచ్చుపెట్టే విధంగా జగన్మోహన్ రెడ్డి అమరావతి రాజధాని గురించి వారి నాయకులతో మహిళలపై అసభ్యకరంగా మాట్లాడించడం జగన్మోహన్ రెడ్డి, వైసిపి నేతల సిగ్గుమాలిన చర్యకు నిదర్శనం అన్నారు. అమరావతి మహిళలను కించపరిచేలా మాట్లాడిన వారందరిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అన్నారు. గత వైసిపి పాలనలో మహిళలపై ఎన్నో అగైత్యాలు జరిగిన మాట్లాడని మచిలీపట్నంలో వైసీపీ మహిళలు అంబేద్కర్ సర్కిల్ వద్ద మహిళలకు రక్షణ లేదంటూ సేవ్ ఉమెన్, సేవ్ ఆంధ్ర అంటూ నిరసన తెలపడం వైసీపీ మహిళ నేతల తీరును ప్రజలు చీదరించుకుంటున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం నియోజకవర్గం తెలుగు మహిళలు, లంకి శెట్టి నీరజ, పాలపర్తి పద్మజ, నలిగి లి వసంతకుమారి, నారగాని వాణి, వేమూరి శ్రీదేవి, ముక్కు రంగమని, నడకుదిటి ధనలక్ష్మి, పెదసింగు కోమల, బలగం కృష్ణకుమారి, వల్లభు లక్ష్మి, వాలిశెట్టి హైమావతి, పడాల నాగలక్ష్మి, లతీ ఫున్నీసా, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సర్టిఫికేట్స్ ప్రదానోత్సవం




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వేసవి శిక్షణ తరగతులు కంప్యూటర్, డాన్స్, కరాటేలలో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు మంగళవారం మిరియాల కన్వెన్షన్‌లో మంది సర్టిఫికేట్స్ ప్రదానం చేయడం జరిగింది. అతిరథ మహారథులు హాజరైనా ఈ వేడుకలలో విద్యార్థుల డాన్స్‌లు అట పాటలతో కన్నుల పండుగగా జరిగింది. కరాటే, డాన్స్ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులు అత్యత్భుతంగా తమ కళాలను ప్రదర్శించారు. గౌరవ అతిధులు డీ ఆర్ ఓ చంద్రశేఖర్ రావు, డీ సీ ఎం ఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, సీనియర్ నాయకులు కొనకళ్ల బుల్లయ్య, మాజీ గ్రంథాలయం చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, సీనియర్ లాయర్ సహాయ లీగల్ సెల్ చైర్మన్ లంకిశెట్టి బాలాజీ,జనసేన సీనియర్ నాయకులు మాదివాడ రాము, మేఘన మెడికల్ అధినేత కొండిశెట్టి విశ్వనాథం, బత్తిన దాసు,కాళి బేకరీ అధినేత పళనియప్ప కోటి, మణి బాబు తదితరులు పాల్గొన్నారు. 40 రోజుల పాటు జరిగిన సమ్మర్ క్యాంపు నిమిత్తం సహాయ సహకారాలు అందించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు,ఈ కార్యక్ర మంలో సహాయ ఫౌండేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్ భాషా, ఉపాధ్యక్షులు మామిడి ప్రసాద్,మహిళ విభాగం అధ్యక్షురాలు కోన వెంకటే శ్వరమ్మ, విద్యా విభాగం చైర్మన్ మట్టా రాధాకృష్ణ మూర్తి, అల్లాడ శ్యామల, బడుగు ఉమా, సుధాబత్తుల లక్ష్మి, బట్ట జయలక్ష్మి, తుమ్మల వర ప్రసాద్, ఖాజా, తూము రవీంద్ర కాశీ విశ్వనాథ్, సప్పరపు రాజు తదితరులు పాల్గొన్నారు.



## మండల పాస్టర్ ఫెలోషిప్ సమావేశం


**నందిగామ, జూన్ 10, మేజర్ న్యూస్ :** వీరులుపాడు మండల పాస్టర్స్ ఫెలోషిప్ పొన్నవరం గ్రామంలో బాప్టిస్ట్ చర్చ పాస్టర్ రత్నం చర్చిలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ రాజేంద్ర మాట్లాడుతూ వినయ భయ భక్తుతో క్రీస్తు సేవ చేయాలని ఆయన బోధించారు. పాస్టర్ సామ్యూల్ మాట్లాడుతూ ఐక్యతను గురించి క్రీస్తు ప్రేమను గురించి క్రీస్తు సేవలను బహుగా చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ముఖ్య సలహాదారులు పాస్టర్ కే హిస్కియా రాజు మాట్లాడుతూ ప్రతి పాస్టర్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని వారు కోరారు, దేశ రాష్ట్ర ప్రభుత్వాల కొరకు ప్రత్యేకంగా ప్రార్ధన చేశారు.మండల ఫెలోషిప్ ప్రెసిడెంట్ మంద స్వామిదాసు వైస్ ప్రెసిడెంట్ జయరాజు, సెక్రటరీ ఆశీర్వాదం, ట్రెజరర్ ఏసుదాసు సుబ్బారావు, కిషోర్,బిఎస్ పౌలు సంసోను,పాస్టర్ సీయోను కుమార్, ఇమ్మానియేల్ తదితర సేవకులు పాలు పొంది ప్రార్ధనలు చేశారు.

## సాక్షి మీడియాను నిషేధించాలి




**జగ్గయ్యపేట, జూన్ 10, మేజర్ న్యూస్ :** మహిళలను కించపరిచేలా చేసిన వ్యాఖ్యానాలకు వేదికగా నిలిచిన సాక్షి మీడియాను నిషేధించాలని వివిధ వర్గాలకు చెందిన మహిళలు మంగళవారం చిల్లకల్లులో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా ప్రతినిధులు మాట్లాడుతూ డిబేట్ పేరుతో సాక్షి యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు, గెస్ట్ ప్యానెల్ కృష్ణంరాజులు మహిళల మనోభావాలు దెబ్బ తీసేలా అనుచిత వ్యాఖ్యలు చేశారని అన్నారు. అమరావతి రాజధానిపై అక్కసుతో సాక్షి మీడియా కుట్రకు తెరతీసిందని వారు ఆరోపించారు. దీని వెనుక మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఆయన సతీమణి భారతిరెడ్డి ఉన్నారన్నారు. బాధ్యులైన వారిని అరెస్ట్ చేసి.. తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సాక్షి మీడియాను నిషేధించాలి. జగన్మోహన్ రెడ్డి డౌన్ డౌన్.. అంటూ ర్యాలీలో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## ఘనంగా హెచ్ కే కరిముల్లా జన్మదిన వేడుకలు



**నందిగామ, జూన్ 9, మేజర్ న్యూస్ :** రాష్ట్ర మైనార్టీ నాయకులు, కేకే వృద్ధాశ్రమం నిర్వాహకులు షేక్ కరీముల్లా, వారి కుమారులు లియో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వారి స్వగృహంలో పట్టణ ప్రముఖులు, మైనార్టీ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కరీముల్లాను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యులు డాక్టర్ హసీనా బేగం సమక్షంలో కేక్ కటింగ్ నిర్వహించారు. అనంతరం మండలంలోని మాగల్లు గ్రామంలో కేకే వృద్ధాశ్రమంలో వృద్ధుల సమక్షంలో కరిములో జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కరీముల్లా మిత్ర బృందం షేక్ ఇబ్రహీం, వై రామారావు, కాజా, గౌస్, షఫీ, సత్తార్, జిలాని, జాన్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి వారి భూములు వేలం పాటలు



**జగ్గయ్యపేట, జూన్ 10, మేజర్ న్యూస్:** వేదాద్రి గ్రామములో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానముకు సర్వ సంపూర్ణ హక్కు భుక్తములు కలిగిన వేదాద్రి, బండిపాలెం గ్రామములోని కౌలు భూములు ‘9’ బిట్లుకు గాను మొత్తం య.46.89 సెంట్లుకు ది. 12-06-2025 గురువారం ఉదయం గం. 10.00 ల నుండి శ్రీ స్వామి వారి దేవాలయ ప్రాంగణములో దేవదాయ శాఖ ఉన్నాతాధికారులు సమక్షములో సీల్డ్ టెండరు-కం-బహిరంగ వేలం పాటలు నిర్వహించబడును. అదేవిధముగా అదేరోజు ది. 12-06-2025 గురువారం మద్యాహ్నం గం. 12.30 ల నుండి దేవస్థానములో టెంటు హౌస్/షామియానా పొంగల్ షెడ్డు నడుపుకొను లైసెన్సు అప్పగించిన రోజు నుండి ‘1’ సంవత్సర కాలపరిమితికి సీల్డు టెండరు-కం-బహిరంగ వేలము పాట నిర్వహించబడును, ఆసక్తి గలవారు ధరావత్తు చెల్లించి వేలము పాటలలో పాల్గొనవచ్చును. దేవస్థానముకు కిరాణా-సానిటేషన్ సరుకులు, శేష వస్త్రములు సరఫరా చేయుటకు మధ్యాహ్నం గం. 2.00 ల నుండి టెండర్లు తెరవబడునని దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణఇందిరాదత్తు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలియజేసినారు.

## యోగేంద్ర ఏర్పాట్లు పూర్తి



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఘంటసాల లో 13 న జరిగే యోగాంధ్ర కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా సమన్వయకర్త విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజ తెలిపారు. మంగళ వారం ఆయన మాట్లాడుతూ ప్రముఖ బౌద్ధ క్షేత్రమైన ఘంటసాల బౌద్ధ స్తూపం వద్ద యోగాంధ్ర అవసరమైన ఏర్పాట్లను ఆయుష్ శాఖ, ఆధ్వర్యంలో పలువురు అధికారులు కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు పక్కా ప్రణాళికను రూపొందించుకొని అమలు చేసేందుకు సమాయత్తం అయినట్లు తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమం జిల్లా సమన్వయ అధికారి విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజ, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ జావేద్ ఖాన్, ఆయుష్ డాక్టర్ వాహిని, తహసిల్దార్ బి విజయ ప్రసాద్, ఎంపీడీవో సుబ్బారావు జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళంలో వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** సామాజిక న్యాయం, ప్రజల సంక్షేమాన్ని ప్రథమ దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన రేషన్ పంపిణీ విధానం లో భాగంగా వృద్ధుల వంటి నడవలేని, శారీరకంగా బలహీనత ఉన్న లబ్ధిదారులకు వారి ఇంటి వద్దకే రేషన్ సరఫరా చేస్తుంది. దీనిలో భాగంగా ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళంలో రేషన్ డీలర్ స్వయంగా లబ్ధిదారుల వద్దకు వెళ్లి రేషన్ పంపిణీ చేశారు. పలువురు వృద్ధులు, నడవలేని లబ్ధిదారుల వద్దకు వారి ఇంటికి వెళ్లి శ్రీకాకుళం ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వర రావు (చిన్నా), శ్రీకాకుళం ఉప సర్పంచ్ శీలం శ్రీనివాస్, గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు కొండవీటి నానిలు రేషన్ అందజేశారు.

## ఈనెల 13న షేక్ రషీదా తల్లి షేక్ మక్బూల్ జాన్ సంస్కరణ సభ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కువైట్‌లో ఉద్యోగం చేస్తున్న ఉమెన్స్ త్రైవ్ ఏపీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు షేక్ రషీదా మాతృమూర్తి షేక్ మక్బూల్ జాన్ గత నెల మే 7వ తేదీన స్వస్థలమైన తిరుపతి జిల్లా గూడూరులో గుండెపోటుతో మృతి చెందారు. తల్లి మరణ వార్త తెలియడంతో రషీదా కువైట్ నుంచి తన ఇద్దరు పిల్లలతో గూడూరు వచ్చి స్వయంగా అంత్యక్రియలు జరిపించారు.ఈ విషయం తెలియడంతో పలువురు ప్రభుత్వ ఉన్నత ఉద్యోగులు, బంధువులు, ఉమెన్స్ త్రైవ్ సభ్యులు స్వయంగా రషీదాను పరామర్శించి ధైర్యం చెప్పారు. కాకా ఈనెల 13న శుక్రవారం గూడూరు లోని ఆమె స్వగృహంలో షేక్ మక్బూల్ జాన్ సంస్మరణ సభ సాయంత్రం 6 గంటల నుంచి 10 గంటల వరకు జరుగుతుందని రషీదా తెలిపారు.సంస్మరణ సభ అనంతరం విందు ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ సంస్మరణ సభ షాదీ మంజిల్, దర్గా వీధి, గూడూరులో జరుగుతుంది. తన తల్లి ఆత్మ శాంతి కోసం జరుగుతున్న ఈ సభకు బంధువులు, సన్నిహితులు, సభ్యులు విచ్చేయవలసిందిగా కుటుంబ సభ్యులు షేక్ రషీదా, షేక్ అన్వర్, అమిత్,ఆశిష్, వసీంలు కోరారు.

## అమరావతి మహిళలకు క్షమాపణ చెప్పాలి



**నందిగామ, జూన్ 10, మేజర్ న్యూస్:** పట్టణంలోని కాకాని నగర్,ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయం నుంచి గాంధీ సెంటర్ వరకు కూటమి నేతల ర్యాలీ నిర్వహించారు. ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశానుసారం కూటమి నేతలు ర్యాలీగా గాంధీ సెంటర్ కు చేరుకొని జగన్, వైయస్ భారతి, సజ్జల, కోమ్మినేని దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. నందిగామలో టీడీపీ ఆందోళన వైయస్ జగన్, వైయస్ భారతి, సజ్జల, కోమ్మినేని దిష్టిబొమ్మలు దగ్ధం నిర్వహించారు.జగన్,భారతి అమరావతి మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, వివిధ హోదాల కూటమినేతలు తదితరులు పాల్గొన్నారు.

# వై.ఎస్.భారతి రెడ్డి, కృష్ణంరాజు బహిరంగ క్షమాపణలు చెప్పాలి

**పశ్చిమ నియోజకవర్గంలో మహిళ, యువజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ**

**వెస్ట్ టీడీపీ కార్యాలయం నుంచి చిట్టినగర్ వరకు సాగిన ర్యాలీ**



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే జగన్ రెడ్డి, సాక్షి నిర్వహకురాలు వై.ఎస్.భారతి రెడ్డి మెప్పు కోసం అమరావతి రాజధాని నిర్మాణ పనులు అడ్డుకునేందుకు, విషం చిమ్మే కుట్రలో భాగంగా సాక్షి మీడియాలో మహిళలను కించపరిచే విధంగా మాట్లాడితే సహించేది లేదు. సాక్షి టీవీ ఛానెల్ లో అమరావతి మహిళలను అవమానపరిచే విధంగా మాట్లాడిన ఎనలిస్ట్ కృష్ణంరాజు, అమరావతి రాజధాని పై విషం చిమ్మేందుకు సహకరించినందుకు సాక్షి మీడియా నిర్వహకురాలు వై.ఎస్.భారతి రెడ్డి రాష్ట్ర ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని మహిళ, యువజన విద్యార్థి సంఘాలు,అమరావతి మహిళలు డిమాండ్ చేశారు.

మహిళలను అవమా నపరిచే విధంగా మాట్లాడి భావ స్వేచ్ఛ ప్రకటన వుందని చెప్పుకోవటం సిగ్గు చేటన్నారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎవరు సహించేది లేదని, దేనికైనా ఒక హద్దు వుంటుందని హెచ్చరించారు. పశ్చిమ నియోజకవర్గంలో మంగళవారం మహిళ, యువజన విద్యార్థి సంఘాలు, అమరావతి మహిళల ఆధ్వర్యంలో సాక్షి ఛానెల్ లో ప్రసారమైన వ్యాఖ్యలకు నిరసనగా భారీ ర్యాలీ జరిగింది. ఈ నిరసన ర్యాలీ పంజా సెంటర్ దగ్గర గల గణపతి రావు రోడ్డు లోని పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి చిట్టినగర్ సెంటర్ వరకు సాగింది. అమరావతి మహిళలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన ఎనలిస్టు కృష్ణంరాజు, సాక్షి మీడియా నిర్వహకురాలు వై.ఎస్.భారతి రెడ్డిలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ నినాదాలు చేశారు. ఈ నిరసన ర్యాలీలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ ఆశా, జనసేన కృష్ణ పెన్నా రీజనల్ కో ఆర్డినేటర్ రావి సౌజన్య, బిజెపి మహిళా మోర్చా స్టేట్ ప్రెసిడెంట్ ఆఫీస్ సెక్రటరీ కర్రినాగలక్ష్మీ, పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు సుభాసి సరిత, పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఆర్.మాధవ, పశ్చిమ నియోజకవర్గ టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షుడు భాను, టి.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, తెలుగు మహిళ కార్యనిర్వహక కార్యదర్శి మాదల చిన్నతల్లి, అంగన్వాడీ స్టేట్ మీడియా కో ఆర్డినేటర్ చెరుకూరి మాధవి, కార్పొరేటర్ ఉమ్మడి చంటి లతో పాటు పశ్చిమ నియోజకవర్గ అనుబంధ సంఘాల నాయకులు, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో కూడా అన్న క్యాంటీన్‌లో పరిశుభ్రమైన వాతావరణం ఉండాలి





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** వర్షాకాలంలో అన్న క్యాంటీన్ పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని పటమట లోగల అన్న క్యాంటీన్ ను పరిశీలించిన కమిషనర్ అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా కనకదుర్గ నగర్, పటమట, మహానాడు రోడ్డు, పంట కాలువ రోడ్డు, రాణి గారి తోట కృష్ణలంక ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయి లో పరిశీలించారు. నగరంలోని అన్న అన్నింటిలోనూ, పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పాలని, ఆహారము ఉన్న చోట ఈగలు అపరిశుభ్రమైన వాతావరణము లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ ఉండాలని, తాగునీటి, వాడుకనేటి సరఫరా నిరంతరం ఉండేటట్లు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని అన్నారు. వర్షాకాలం దృశ్య డీసిల్టింగ్ పనులను శరవేగంగా చేయాలన్నారు. ఒకవేళ డ్రైనులు అన్నిటిలోనూ డిసిల్టింగ్ పనులు పూర్తయినప్పటికీ అవసరమైన ప్రతి డ్రైన్ లో మరలా డీసిల్టింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాణి గారి తోట కృష్ణలంక లో నూతనంగా నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ ను పరిశీలించారు, నిర్మాణ పురోగతి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ని అడిగి తెలుసుకుని ఎటువంటి ఇబ్బందులు ఉన్న సమస్యలు ఉన్న వెంటనే తమకు తెలియజేయాలని అన్నారు. మానడు రోడ్డు పంట కాలవ రోడ్డు పర్యటించి పారిశుద్ధ నిర్వహణ పరిశీలించారు రోడ్లపైన వ్యర్థాలు ఉండకుండా వెంటనే వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని, ప్రతిరోజు రోడ్లను శుభ్రపరచాలని విజయవాడ నగరాన్ని పరిశుభ్రమైన నగరంగా ఉంచాలని అన్నారు. ఈ పర్యటనలో ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, పర్యవేక్షణ ఇంజనీర్ పి సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి సామ్రాజ్యం, బయాలజిస్ట్ సూర్యకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నిత్య యోగాతో నవ జీవిత యోగం







**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జూన్ 10, మేజర్ న్యూస్ :** నిత్య యోగాతో జీవితంలో నూతన ఉత్తేజం వెల్లివిరుస్తుందని, సమాజంలో ప్రతిఒక్కరికీ యోగాను చేరువచేసేందుకు థీమ్ యోగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. మంగళవారం బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో జిల్లా అధికార యంత్రాంగం, ఆయుష్ శాఖ, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన థీమ్ యోగా కార్యక్రమానికి కలెక్టర్ లక్ష్మీశ హాజరయ్యారు. ఉపాధి హామీ శ్రామికులతో పాటు విశ్రాంత పోలీసు అధికారులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వర్గం ప్రజలకు యోగాపై అవగాహన కల్పించేందుకు థీమ్ యోగా నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా మంగళవారం ఉపాధి హామీ పథకం శ్రామికులతో పాటు విశ్రాంత పోలీసు అధికారులతో కలిసి యోగాసనాల అభ్యసన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ద్వామా పీడీ ఎ.రాము, ఆసోసియేషన్ ఆఫ్ రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ అధ్యక్షులు ఏఎస్ఎన్ రెడ్డి కార్యదర్శి డా. పి.హరికృష్ణ, కోశాధికారి డి.రాజారావు, లయన్స్ క్లబ్, సిద్ధార్థ కళాశాల యోగా శిక్షణ కేంద్రం సభ్యులు, డీఎం హెచ్ఓ డా. ఎం.సుహాసిని, ఆయుష్ అధికారి డా. రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.






## సర్వసభ్య సమావేశం ప్రతిపాదనలపై సమీక్ష



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** సర్వసభ్య సమావేశం ప్రతిపాదనలపై శాఖాధిపతులతో సమీక్ష నిర్వహించారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. మంగళవారం ఉదయం ప్రధాన కార్యాలయం లో గల కమాండ్ కంట్రోల్ రూమ్‌లో రానున్న సాధారణ సర్వ సభ్య సమావేశంలో గల అజెండా విషయాలపై శాఖాధిపతులతో చర్చించారు. విజయవాడ నగరాభివృద్ధికి ప్రజా ప్రతినిధులు పొందుపరిచిన సాధారణ సర్వసభ్య సమావేశపు అజెండాలో అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి వాటిపై ప్రస్తుతమున్న స్థితిగతులు, తీసుకోవాల్సిన చర్యలు పూర్తిస్థాయిలో తెలుసుకోవాలని అన్నారు. జోన్ వారీ అభివృద్ధి పనులు, ప్రజలకు అందించాల్సిన మౌలిక సదుపాయాలు అందించే కౌన్సిల్ ఎజెండా ప్రతిపాదనలు సహకరించాలని అన్నారు.

## 79 పెన్షన్లు మంజూరు - జూన్ 12న పంపిణీ



**గుడ్లవల్లేరు జూన్ 10 మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలంలోని 17 సచివాలయాల పరిధిలో 79 కొత్త పెన్షన్లు(చనిపోయిన భర్త స్థానంలో భార్యలకు) మంజూరైనవని, వీరందరికీ జూన్ 12న పెన్షన్లు పంపిణీ చేయనున్నామని ఎంపిడిఓ టి.విజయ సారధి తెలిపారు. ఈ పెన్షన్స్‌కు సంబంధించిన అమౌంట్ మొత్తం 3లక్షల 16వేల రూపాయలు ఈనెల 11వ తేదీ ఉదయం సచివాలయాల బ్యాంకు అకౌంట్స్‌లో జమచేయడం జరుగుతుందని ఎంపిడిఓ తెలిపారు. అంగలూరు-8, చంద్రాల-5, డోకిపర్రు1-6, డోకిపర్రు2-4, గుడ్లవల్లేరు1-3, గుడ్లవల్లేరు2-6, కౌతరం1-6, కౌతరం2-6, కూరాడ-4, పెంజంద్ర-2, పురిటిపాడు-4, శేరీదగ్గుమిల్లి-3, శేరీకల్వపూడి-6, వడ్లమన్నాడు-6, వేమవరం-3, వెణుతురుమిల్లి-3, విన్నకోట-4 లలో మొత్తం 79 పెన్షన్లు మంజూరైనవని ఎంపిడిఓ సారధి తెలిపారు.

## నేడు గుడ్లవల్లేరు ఎంఎంసి ఛైర్మన్ పొట్లూరి రవి ప్రమాణస్వీకార అభినందనసభ



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ జూన్ 10 :** గుడ్లవల్లేరు మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం జూన్ 11 వతేదీ బుధవారం ఉదయం 8.30 గంటలకు గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ ఆవరణలో జరుగుతుంది. మార్కెట్ కమిటీ ఛైర్మన్ పొట్లూరి రవి కుమార్, సహచర డైరెక్టర్లు ప్రమాణస్వీకారం చేయనున్నారు. కార్యక్రమం లో గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము, ఎంపి వల్లభనేని బాలశౌరి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు, మాజీమంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు తదితర కూటమి పార్టీల పెద్దలు హాజరు కానున్నారు. పెద్దలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కూటమి పార్టీల నాయకులు తప్పక హాజరై జయప్రదం చేయాలని ఛైర్మన్ పొట్లూరి రవి కుమార్ కోరారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు **ఎన్.వెంకట్,** ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999